శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## గొడవలో పోలీస్‌స్టేషన్ అద్దాలు ధ్వంసం

**బిట్రగుంట, జనవరి30, ప్రభాతవార్త:** కప్పరాళ్ళతిప్ప పోలీస్ స్టేషన్ దగ్గర ఆదివారం రాత్రి పదకొండు గంటల సమయంలో జరిగిన ఘర్షణలో తిప్పకు చెందిన సముద్రాల క్రాంతి, అరవసాయ్‌కుమార్ విధినిర్వహణలో వున్న పోలీస్‌కానిస్టేబుల్ ఉప్పాల శ్రీనుతో గొడవపడి స్టేషన్ కిటికి అద్దాలను ద్వంసం చేశారని బిట్రగుంట ఎస్.ఐ చినబలరామయ్య తెలిపారు. క్రాంతి, సాయ్‌కుమార్‌లు బొచ్చు ప్రభుసాయి ఇంటికి వచ్చి మహేష్ నాయుడుకు చెందిన అద్దాలు ఎందుకు పగులగొట్టావు అన్నందుకు అతను పగుల గొట్టలేదని చెప్పినాకూడా కత్తితో గాయపరచారన్నారు. ఎ.ఎస్.ఐ సుధాకర్‌రెడ్డి, కానిస్టేభుల్ వెంకటేశ్వర్లు, హోంగార్డులు నాగరాజుల కలసి ఆగొడవను సర్దుబాటుచేస్తుండగా క్రాంతి, సాయికుమార్ కానిస్టేబుళ్లపై దౌర్జన్యంచేసి పోలీస్‌స్టేషన్ కిటికి అద్దాలను ద్వంసం చేశారని తెలిపారు.

## డిజిటల్ లైబ్రరీ ప్రారంభం



**కావలి రూరల్, జనవరి 30 ప్రభాతవార్త** కావలి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కళాశాల నందు గ్రంధాలయానికి మరమ్మతులు నిర్వహించి ఆధునీకరించిన గ్రంధాలయంలోని రెన్యువేటట్ లైబ్రరీని సోమవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జి.యం.సుందరల్లి ప్రారంభించారు. అనంతరం గ్రంధాలయంలోని డిజిటల్ లైబ్రరీ విభాగాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి జి.యం.సుందరవల్లి మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే పుస్తక పఠన ప్రాముఖ్యతను తెలియజేశారు. డిజిటల్ గ్రంధాలయం వల్ల విద్యార్థులకు ఇంటర్నేట్ అవసరాలు త్వరితగతిన కావాల్సిన సమాచారాన్ని సేకరించేందుకు అవకాశం వుంటుందని తెలిపారు. పుస్తక పఠనానికి కావాల్సిన కనీస అవసరమైన వెలుతురు కోసం ఎల్ఇడి లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రామచంద్రారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, గ్రంధాలయ సహాయకులు ఒ.పి.పాపయ్య, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడుకొండలపై దాడి చేసిన వారిని శిక్షించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం



**కావలి, జనవరి 30 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గం దగదర్తికి చెందిన వడ్డెర కులస్తుడైన ఇర్ల ఏడుకొండలపై దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని వడ్డెర సంఘం నేతలు, కులస్తులు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. సోమవారం దగదర్తికి చెందిన వడ్డెర కులస్తులు, వడ్డెర సంఘ నేతలు భారీగా తరలివచ్చి కావలి డిఎస్పీ కార్యాలయాన్ని ముట్టడించారు. ఆకస్మిక పరిణామానికి ఒక్కసారిగా పోలీసులు ఉలిక్కిపడ్డారు. ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది. కావలి డిఎస్పీ వెంకట రమణ, పోలీస్ సిబ్బంది ఆందోళనకారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు గుంజి ప్రసన్నకుమార్‌రాజు మాట్లాడారు. దగదర్తి గ్రామానికి చెందిన ఇర్ల ఏడుకొండలను అదే గ్రామానికి చెందిన కడియాల సురేష్, బొట్టా రవి, యాకసిరి సుధీర్, మారం సునీల్‌లు గత నాలుగు రోజుల క్రితం రాడ్లతో దాడి చేశారన్నారు. దారుణంగా దాడి చేసిన వారిని ఇంతవరకు అరెస్ట్ చేయలేదన్నారు. నెల రోజుల క్రితం దగదర్తికి చెందిన కడియాల సురేష్, బొట్టా రవిలు అదే గ్రామానికి చెందిన మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారన్నారు. ఇర్ల ఏడుకొండలు జోక్యం చేసుకొని వారిని మందలించడం జరిగిందన్నారు. దీంతో ఇటీవల ఈ నలుగురుతో పాటు కొంతమంది ఇర్ల ఏడుకొండల్ని రాడ్లతో అతి దారుణంగా దాడి చేశారన్నారు. ఈ దాడిలో కాళ్లు, చేతులు విరిగి నెల్లూరు ప్రైవేట్ వైద్యశాలలో ఏడుకొండలు చికిత్స పొందుతున్నాడన్నారు. ఈ దారుణ సంఘటనలో దాడికి పాల్పడిన వారిని ఇప్పటి వరకు శిక్షించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఏడుకొండలకు న్యాయం కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరికలు చేశారు. కావలి డిఎస్పీ వెంకట రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ దాడి చేసిన వారిని అదుపులోకి తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఒక దశలో మహిళలు కూడా రెచ్చిపోయి మాట్లాడారు. డిఎస్పీ హామీ మేరకు ఆందోళనను తాత్కాలికంగా విరమిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, దగదర్తి వడ్డెర రాజులు, మహిళలు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో చెడుమార్గంలో యువత



**ముత్తుకూరు, జనవరి30, ప్రభాతవార్త** మాదకద్రవా ్యల వినియోగం ద్వారా ప్రధానంగా యువత చెడు మార్ ్గంలో తమ ప్రాణాలకు ముప్పు తెచ్చుకుంటున్నట్లు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఫిషరీస్ కళాశాల ముత్తుకూరు, జిల్లా పరిషత్ పాఠశాల, కృష ్ణపట్నం విద్యార్థులకు మాదక ద్రవ్యా ప్రమాదంపై అవగాహన నిర్వహించారు. అక్కడి విద్యార్థులచేత ఇటువంటి తప్పులు చేయమని, చేసేవారిని ప్రోత్సహించమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో భవిష్యత్తులో ఉన్నత స్థితికి ఎదగాల్సిన యువత చేడు స్నేహాల కారణంగా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారి తమ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై విదా ్యర్థులు అవగాహన ద్వారా చైతన్యం తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల బారిన పడి నష్టపోయిన ఉదంతాలను గణాంకాలతో వివరించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి సంస్కారవంతులుగా ఎదిగి ఉన్నత స్థితికి ఎదిగి తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్ఠలు కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



**నెల్లూరు జనవరి 30, ప్రభాతవార్త-వైద్యం** అందరం స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, ప్రజాస్వామ్యం పక్కదోవ పడుతున్న సమయంలో దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుని బాధ్యత అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 75వ వర్ధంతి పురస్కరించుకుని నగరంలోని గాంధీబొమ్మ కూడలిలో ఆయన విగ్రహానికి అబ్దుల్‌అజీజ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మహాత్మాగాంధీకి నివాళులర్పించి ఆయనను స్మరించుకుంటున్నారన్నారు. మహాత్మాగాంధీని ఇప్పటికీ అనేక దేశాల్లో గుర్తుచేసుకుంటున్నారన్నారు. అలాంటి నాయకుడు మన దేశంలో పుట్టడం మన అదృష్టంగా భావించాలన్నారు. ఇప్పటి వరకు ఏ అధికారి కూడా ఇక్కడికి వచ్చి గాంధీకి నివాళి అర్పించలేదని ఏర్పాట్లు సరిగ్గా చేయలేదని ఆయన ఆరోపించారు. రాజకీయ నాయకులు ఎవరైనా వ్తే ఊరంతా ముస్తాబు చేస్తారని, వారి ముందు మోకరిల్లుతారని, బానిసల్లా చేతులు కట్టుకుని నిలబడతారని, గాంధీ విగ్రహానికి ఒక మంచి కర్రను ఏర్పాటు చేసే పరిస్థితి కూడా లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని.రమణయ్య, బ్రహ్మంగుప్తా, సాభిర్‌ఖాన్, మాతంగి.కృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, అల్లాబక్షు, సుబ్రమణ్యం, ఊరందూరు.సురేంద్రబాబు, మిర్చి.రవి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చేదోడు మూడో విడత ఆర్థిక సాయం




**నెల్లూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:** అన్ని వర్గాల పేదలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం పల్నాడు జిల్లా వినుకొండ నుంచి జగనన్న చేదోడు పథకం మూడో ఏడాది కింద లబ్దిదారుల ఖాతాలోకి జమ చేసే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. రాష్ట్రంలో 330145 మంది అర్హులైన రజక, నాయిబ్రాహ్మణ, దర్జీ అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లకు రూ.10వేల చొప్పున రూ. 330.14 కోట్ల ఆర్థిక సాయాన్ని లబ్దిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబులతో కలిసి జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలోని 18522 మంది లబ్దిదారులకు రూ. 18.522 కోట్ల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా జీవనం సాగిస్తున్న రజక, నాయిబ్రాహ్మణ, టైలర్స్ వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా జగనన్న చేదోడు పథకం కింద ప్రతి సంవత్సరం రూ. 10వేల చొప్పున 5 సంవత్సరాల పాటు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న చేదోడు పథకం కింద జిల్లాలో మొత్తం మూడు విడతల్లో కలిపి రూ.51 కోట్ల మేర ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఎక్కడైనా అర్హత ఉండి సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకం అందకపోతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాటిని సవరించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. తొలుత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని వారి చిత్రపటానికి మంత్రి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చక్రధర్‌బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. లబ్ది పొందిన అన్నమేటి మల్లికార్జున(బార్బర్), మాచవరం రమేష్ (టైలర్)లు మాట్లాడుతూ జగన్న చేదోడు లబ్దిదారుల కుల వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పేద ప్రజలకు అండగా నిలబడి వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్మోహన్‌రెడ్డి చేదోడు పథకం కింద సంవత్సరానికి రూ.10వల చొప్పున ఆర్థిక సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, తమ లాంటి పేదలకు అండగా ఉంటున్న ముఖ్యమంత్రి ఎప్పుడూ రుణపడి ఉంటామని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మొత్తాన్ని నా వ్యాపార అవసరాలకు వినియోగించడం జరుగుతుందని, మా కుటుంబానికి విద్యా దీవెన పథకం కింద ఆర్థిక సాయం అందడం జరిగిందని, అలాగే ఇంటి స్థలం పట్టా కూడా మంజూరు కావడం జరిగిందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌కు కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలు నుంచి రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కేవీఎన్ చక్రధర్‌బాబు, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ బి.కిశోర్ సింగ్, బీసీ కార్పొరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, జగనన్న చేదోడు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీల స్వీకరణ



**నెల్లూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రజల నుంచి అందే స్పందన అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పరిష్కరించాలని సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో సంయుక్త కలెక్టర్ రోనంకి కూర్మనాథ్, డీఆర్వో వెంకటనారాయణమ్మలతో కలిసి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అంతకుముందు సంయుక్త కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సమీక్షిస్తున్నారన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు స్పందన లాగిన్లను తెరిచి అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారుల పోస్టుల వివరాలను వెంటనే అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులందరూ అందజేయాలని ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదిక ప్రభుత్వానికి పంపాల్సి ఉంటుందన్నారు. డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు కె.సాంబశివారెడ్డి, రవీంద్ర, జెడ్పీ సీఈవో బి.చిరంజీవి, కెఆర్‌ఆర్‌సి, ఎస్‌డీసీ పూర్ణిమ, జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్‌రాజు పాల్గొన్నారు.

## సిటిజన్ ఔట్ రీచ్ కార్యక్రమంతో అవగాహన పెంచండి



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన పెంచేందుకు రూపొందించిన సిటిజన్ ఔట్ రీచ్ కార్యక్రమాన్ని వలంటీర్లతో వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రతి నెల చివరి శుక్రవారం ఇంటింటికి వెళ్లి పథకాల గురించి ప్రజలకు వివరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు. సోమవారం కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత ఆశయాలతో నిర్వహిస్తున్న స్పందన వేదికలో అందే ఫిర్యాదుల పరిష్కారంలో నగరపాలక సంస్థ అన్ని విభాగాల సిబ్బంది నిబద్ధత పాటించాలని, నిర్దేశించిన గడవు లోపు సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. అర్హులైన వారికి పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పందన వేదికలో మేనేజర్ ఇనాయతుల్లా, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ సంపత్‌కుమార్, సెక్రటరీ హేమావతి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అనిల్‌కు ఈ సారి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే పరిస్థితి లేదు




**నెల్లూరు, జనవరి30 ప్రభాతవార్త-విద్య** వైకాపా పార్టీ ఈ సారి ఎమ్మెల్యేగా టిక్కెట్ ఇస్తుందా లేదా అనే అభద్రతా భావంతో మాజీ మంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తమ పార్టీపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని జనసేన జిల్లా అద్యక్షులు మను క్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక జనసేన జిల్లా ప్రధానకార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 9 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 3 సంవత్సరాలు మంత్రిగా ఉంటి అనిల్ నగర ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. నెల్లూరు నగర సరిహద్దులు, డివిజన్ సరిహద్దులు తనకి తెలుసుకుని, అనిల్ లాగా తాము బెట్టిగ్‌ల కేసుల్లో విచారణకు హాజరు కాలేదన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీకి సిఈఓగా ఉన్నతాను ఇతర దేశాల్లో కోట్ల రూపాయలు సంపాదించుకునే అకశాన్ని ఒదులుకుని, పుట్టిన ఊరికి, నమ్మిన సిదా ్ధంతానికి మంచి చేయ్యాలనే ఉద్దేశ్యంతో కుటంబాన్ని నగరానికి మార్చటం జరిగిందన్నారు. అనిల్‌లాగా ఎమ్మెల్యేగా గెలవగానే మకాం చెన్నైకి మార్చలేదని గుర్తుచేశారు. నెలూరు నగర వైకాపా రేసులో ముగ్గురు, నలుగురు అబ్యర్థుల పేర్లు తమకు వినిపిస్తున్నాయని, ఈ సారి ఎమ్మెల్యే టికెట్ కూడా తెచ్చుకునే పరిస్థితి అనిల్ కు లేదని దుయ్యబట్టారు. వచ్చే ఏడాది ఐదవ తేదీనుండి నగరంలోని 28 డివిజన్లలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేఖతను ఏకం చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతు, ప్రజనలను చైతన్య వంతులను చేయటానికి గడప గడపకు జనసేన కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టనున్నామన్నారు. ఎవరెన్ని అసందర్భ ప్రేళాపనలు చేసినా రానున్న ఎన్నికల్లో వైకాపా మట్టిలో కలిసిపోవటం ఖాయమని, జనసేన జెండా ఎగురనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రజలు మార్పుని కోరుకుంటున్నారని, తమ అధినేత పవన్‌కళా ్యణ్ ముక్యమంత్రి కావటం తద్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారిణిలకు అభినందన



**నెల్లూరు, జనవరి30 ప్రభాతవార్త-విద్య** తిరుపతిలో నిర్వహించిన 66వ రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్ అండర్-19 పుట్‌బాల్ బాలికల విభాగంలో నెల్లూరు క్రీడాకారిణులు అత్యంత ప్రతిభ కనపరిచి కాంస ్య పతకాన్ని కైవశం చేసుకున్నారు. జిల్లా జట్టులో కీలకంగా వ్యవహరించి విజయంలో తమ వంతు పాత్ర పోషించిన నగరంలోని స్థానిక కెపీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిణినులు నాగమణి, మానస, మంజులకు సోమవారం స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతు తమ జట్టు విజయం సాధించటం గర్వకారణమన్నారు. జిల్లా జట్టులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన నాగమణి, మానసలను రాష్ట్రజట్టుకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. రానున్న పోటీల్లో కూడా వారు విజయం సాధించాలని కోరారు. అనంతరం వారికి పుష్పగుచ్చాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థి వంశీకృష్ణ రైలు కిందపడి ఆత్మహత్య

**కావలి, జనవరి 30 ప్రభాతవార్త** ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి పందిళ్ళ వంశీకృష్ణ(22) కావలి రైల్వే స్టేషన్ 3వ లైన్‌లో గూడ్సు రైలు కింద పడి సోమవారం ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. దగదర్తి మండలం బాడుగులపాడు గ్రామానికి చెందిన పందిళ్ళ వంశీకృష్ణ ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ సప్లమెంటరీ ఎగ్జామ్ రాసేందుకు ఈ రోజు ఉదయం వెళ్లాడని పోలీసులు తెలిపారు. ఈ రోజు సాయంత్రం 4.45 నిమిషాలకు కావలి రైల్వే స్టేషన్ నుంచి మూడవ రైల్వే లైన్‌లో గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# కుష్టు వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు



**నెల్లూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:** సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో మహాత్మాగాంధీ వర్ధంతి - అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి వ్యతిరేక దినాన్ని నిర్వహించారు. తొలుత జిల్లా కలెక్టర్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కుష్టు, క్షయ వ్యాధి నివారణకు ఒక కార్యచరణ ప్రణాళికను రూపొందించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు, కుష్టు, క్షయ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టడంతో పాటు విరివిగా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. రాబోయే రోజుల్లో ఈ వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప ఆరోగ్య కేంద్రాలలో కుష్టు, క్షయ వ్యాధుల నివారణకు ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు, చికిత్సలు చేపట్టాలన్నారు. అలాగే అన్ని విద్యా సంస్థల్లో కూడా కుష్టు, క్షయ వ్యాధుల నివారణపై అవగాహన కార్యక్రమాలు విరివిగా చేపట్టాలని తద్వారా విద్యార్థుల కుటుంబసభ్యులు ఆరోగ్యంపై దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో విరివిగా గ్రామసభలు సర్పంచుల ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. వ్యాధి లక్షణాలు కలిగిన వారిని పరీక్షించి తగిన విధంగా చికిత్స చేయాలన్నారు. అంతకుమునుపు జిల్లా క్షయ వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్ జిల్లాలో కుష్టు, క్షయ వ్యాధి వివరాలు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కలిగించే కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెంచలయ్య, జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, జెడ్పీ సీఈవో చిరంజీవి, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, ఐసీడీయస్ పీడీ సౌజన్య, అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు జాతిపిత అడుగుజాడలలో నడవాలి



**బుచ్చి జనవరి 30 ప్రభాతవార్త** : ప్రతి ఒక్కరు జాతిపిత మహాత్మగాంధీ అడుగుజాడలలో నడవాలని కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం మండల పార్టీ కార్యాయలంలో జాతిపిత మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు జాతిపిత మహాత్మగాంధీ చూపించిన అహింస మార్గం చాలా గొప్పదని అన్నారు.ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,జిల్లా రైతు విబాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,బిసి నాయకులు బత్తల హరికృష్ణ,కావలి వెంకటేశ్వర్లు,తాళ్ల నరసింహస్వామి,కోటి, దుగ్గ శెటి హరినాద్ కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, వింజం రామానాయుడు,బండ్ల కొండయ్య,నెల్లూరు దయాకర్‌రెడ్డి, సొల్లేటి ప్రభాకర్, ఇమ్మడి శెట్టి గోవిందయ్య, గుబ్బా సురేష్ ,మాల్యాద్రి మైనార్టీనాయకులు ఖాదర్‌భాషా పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## గిరిజనులకు న్యాయం చేయండి

**గుడ్లూరు, జనవరి30, ప్రభాతవార్త:** గుడ్లూరు మండలం చిన్నలాటిరిపి గిరిజనులకు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి జి.వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు.సర్వేనెంబర్ 769లో 5ఎకరాల ప్రభుత్వ ఎన్నో ఏళ్లక్రితం కొమరగిరి మాలకొండయ్య,నారాయణమ్మ,పర్వతాల వెంకాయమ్మ,సుజాతలకు పట్టా ఇచ్చారని పేర్కొన్నారు.ఆ భూములుగిరిజనులు సాగుచేసుకుంటున్నట్లు చెప్పారు.ఇటీవల కోర్టు కూడా డిక్రీ జారీ చేసిందని అయినా రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ చేయడం లేదని చెప్పారు.చల్లా మాల్యాద్రి అనే వ్యక్తి ఈ భూమిని లాక్కుని దౌర్జన్యం చేసి కేసులుపెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు వెంకటేశ్వర్లు ఆరోపించారు.వారి నుండి గిరిజనులకు రక్షణ కల్పించి సాగు చేసేందుకు వీలు కల్పించాలని కోరారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**కందుకూరు, జనవరి30, ప్రభాతవార్త:**జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు.స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి ఎమ్మెల్యేపూలమాల వేసి నివాళ్ళర్పించారు.ఆయనతో పాటు వైసీపీ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాత ంత్రం తెచ్చిన మహాత్మాగాంధీ పూజ్యనీయులన్నారు.ఆయన నిరాంబడతో దేశం మొత్తంతిరిగి శాంతియూతంగా స్వాతంత్రం తీసుకుని వచ్చినట్లు పేర్కొన్నారు.రేపటి పౌరులందరూ గాంధీజీ సూచించినఅడుగుజాడల్లో నడవాలని సూచించారు.పట్టణంలో పలుచోట్ల మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి.వెంకటనారాయణ బజార్‌లోని ఎదురుబాయి వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు.సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న బాపూజీ విగ్రహానికి పలువురు ఘన నివాళ్ళర్పించారు.

## గుడి నిర్మాణానికి భారీ విరాళం



**కందుకూరు, జనవరి30, ప్రభాతవార్త:** కందుకూరు పట్టణంలోని గ్రామదేవత శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణ పనులకోసం ఓ కుటుంబం లక్ష రూపాయల విరాళం అందజేశారు.సోమవారం అభివృద్ధి కమిటీ సభ్యులను కలిసి కుంచాల వెంకటేశ్వర్లు జ్ఞాపకార్ధంధర్మపత్ని వెంకటరత్నం,కుమారుడు శ్రీనివాసులు,కోడలు విజయలక్ష్మీ దంపతులు 1లక్షా 116రూలను కానుకగాఅందించారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి,ఆవుల మాధవరావు తదితరులు ఉన్నారు.

## యువత హెచ్‌ఐవి, ఎయిడ్స్‌లపై అవగాహన కలిగి ఉండాలి

**నెల్లూరుటౌన్, జనవరి 30, ప్రభాతవార్త:** ప్రజలు ముఖ్యంగా యువత హెచ్‌ఐవి వ్యాధుల పట్ల అవగాహన కలిగి, తద్వారా అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ నిర్వాహకులు సూచించారు. సోమవారం చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతో నెల్లూరు నగరంలోని విజయమహల్ గేటు సెంటర్, పడుగుపాడులోని రాళ్లమిట్ట సెంటర్ నందు ఉచిత హెచ్‌ఐవి పరీక్షలు నిర్వహించామని వారు తెలిపారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో ఈ వ్యాధుల పట్ల ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే ఈ వ్యాధుల పట్ల అవగాహన కలిగిన వారు మరి కొంతమందికి అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. అక్రమ లైంగిక సంబంధాలకు దూరంగా ఉండాలని సూచించారు. హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి వారి అంగీకారంతో పరీక్షలు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. సోమవారం 48 మందికి పరీక్షలు చేసి వారి స్థితిని తెలియజేయడం జరిగిందని వాస్తు తెలిపారు. పరీక్షలు చేయించుకున్న వారికి హెచ్‌ఐవి, సుఖవ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగిందన్నారు. అనంతరం హెచ్‌ఐవి అవగాహన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్‌జెండర్, సీబీవో అధ్యక్షులు అలేఖ్యమ్మ, చైతన్య జ్యోతి వెల్‌ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ మేనేజర్ జి.శుభకిరణ్, ఎంఅండ్ఇడి జీవన్, ఏఎన్ఎం అనురాధలు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం




**ఉలవపాడు, జనవరి30, ప్రభాతవార్త:**మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించారు.బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు .చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీసుధారాణి మాట్లాడుతూ మహాత్మా గాంధీ బాల్యం,విద్యాబ్యాసం,జీవితం అహింసా,సత్యాగ్రహం అనే ఆయుధంతో స్వాతంత్రోద్యమాన్ని ఎదిరించిన విధానాన్ని వివరించారు.గ్రందాలయంలో ఉన్న మహాత్మాగాంధీ జీవితచరిత్రను ప్రతీ విద్యార్ధినీవిదా ్యర్ధులు తప్పనిసరిగా చదవాలని సూచించారు.కళాశాల చరిత్ర విభాగం అధ్యాపకులు చొప్పర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాత ంత్రోధ్యమంలో ముఖ్య ఘట్టాలను వివరిస్తూ వాటిని గాంధీ నడిపిన తీరును తెలియజేశారు.అనంతరం ఆయన మరణానికి దారి తీసినసంఘటన గురించి సవివరంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్ధినీవిదా ్యర్ధులు పాల్గొన్నారు.

## విద్యాశాఖలో దీరుడు సుధీర్‌బాబు




**కలువాయి జనవరి 30 ప్రభాతవార్త:** విద్యావ్యవస్థ పట్ల అంకితభావంతో అహర్నిశలు కృషి చేస్తు అందరి మన్ననలు పొంది విద్యాశాఖలో దీరుడు సుధీర్‌బాబు అని కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ప్రశంసిచారు. మండల విద్యాశాఖాధికారిగా 6 సంవత్సరాల కాలం పాటు బాధ్యతలు నిర్వహించి విశిష్ట సేవలు అందించి పదోన్నతపై జిల్లా సమగ్ర శిక్ష విద్యావిషయక పర్యవేక్షణాధికారిగా నియమితులైనందుకు సోమవారం మండల విద్యాశాఖ ఆద్వర్యంలో సుధీర్‌బాబుకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఇఒగా మండల స్దాయిలో ఎన్నో స్పూర్తి దాయకమైనటువంటి కార్యక్రమాలను సమర్దవంతగా నిర వ్రహించడంతోపాటు పాఠశాలల పర్యవేక్షణ , ఆయన క్రమశిక్షణతో పేద విద్యార్దుల పట్ల తపన కలిగి వారిని ప్రోత్సహించడం మానవతా దృక్పదంతో అనేక పర్యాయాలు పలువురు విద్యార్దులను అక్కును చేర్చుకోవడం ఆయన మండలంలో చేసిన అనేక సేవలను ప్రజా ప్రతినిదలు ఉపాధ్యాయులు,గుర్తు చేసుకున్నారు. అదే విధంగా పలువురు దాతల సహకరంతో సుమారు 4 లక్షల వ్యయంతో కళావేదికను విద్యాఖాకు అందించడం జరిగిందన్నారు.అనంతరం ఇటీవల ఉత్తమ ఎంఇఒగా బాలకృష్ణారెడ్డి,ఉత్తమ ఉపాధ్యాయునిరాలుగా విజేతలను ప్రజాప్రతినిదలు కాంప్లెక్ స ప్రధానో పాధ్యాయులు,ఉపాద్యాయ సంఘ బాధితులు ఉపాధ్యాయులు,సిఆర్‌పిలు ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,ఎంపిడిఒ నారాయణ, వ్యవసాయ సలహామండలి చైర్మన్ రఘురామిరెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## గండిపాళెం హైస్కూల్ తనిఖీ చేసిన ఎంఇఒ



**ఉదయగిరి జనవరి 30 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని గండిపాళెం హైస్కూలో ఎంఇఒ మస్తాన్‌వలి ఆఖస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా జగనన్న గోరుముద్ద బోజనాన్ని పరిశీలించిన ఆయన విద్యార్దులతో కలిసిబోజనం చేస్తు విద్యార్దుల నుండి బోజన విషయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.బోజనం తయారి దారులకు తగు సూచనలు ఇచ్చారు.ఈ సందర్బంగా బాలికను కొట్టిన సంఘటనలో పై అధికారుల ఉత్తర్వల మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు.బాలిక తల్లిదండ్రులు గ్రామస్తులు సంబంధిత టీచర్ పైన అధికారులకు వ్రాత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఎంఇఒ తెలిపారు.ఈకార్యక్రమంలో స్కూల్ విద్యార్దులు,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## జాతిపితకు ఘన నివాళులు




**ఉదయగిరి జనవరి 30 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో గాందీవర్దంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ మహాత్మాగాందీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది పాల్గోన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయంలో గాంధీ వర్దంతి



**మనుబోలు, జనవరి 30 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనుబోలు కోదండరామపురంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. వెంకటాచలం సిడిపివో వి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మడమనూరు మనుబోలు రెండు సెక్టార్లలో గాంధీ వర్ధంతిని జరుపుకున్నారు. మడమనూరు సెక్టార్‌లో హౌసింగ్ ఎఇ నాత రవికుమార్, వర్క్ఇన్స్‌పెక్టర్ శీనయ్య, శరత్‌లు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సునంద, ఆదినారాయణమ్మ, రంగమ్మలు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మడమనూరు సెక్టార్‌లో అంగన్‌వాడీ టీచర్లు గాంధీజీకి నివాళులర్పించి మౌనం పాటించారు. బాపూజీ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో చేసిన సేవలను విజయలక్ష్మి కొనియాడారు.

## బయ్యా సోదరుల దాతృత్వం అబినందనీయం




బుచ్చి జనవరి 30 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని పద్మావతి కళ్యాణ మండపంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తెల్లనాకుల వెంకటేశ్వర్లు,కమీటి సభ్యుల ఆద్వర్యంలో బారికేడ్లు పంపీణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పద్మావతి కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఐ వీరప్రతాప్ ,లయన్స్‌క్లబ్ జిల్లా అద్యక్షులు వైస్ డిస్టిక్ గవర్నర్-2 లయన్ గౌతమ్,జోన్ చైర్మన్ కె .లీలాదర్‌రెడ్డి, పినాకిని లయన్స్‌క్లబ్ సెక్రటరీ రామకృష్ణ, వ్యవహారించారు.ఈ సందర్బంగా లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతు శుభమస్తు షాపింగ్ మాల్ అదినేతలు బయ్యా వాసు,బయ్యారవి దాతృత్వం అభినందనీయమని అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం ట్రాపిక్ కంట్రోల్‌కి 10 బారికేడ్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం గౌతమ్ మాట్లాడుతు బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ జిల్లాలో ద్వితీయ స్దానంలో ఉందని అన్నారు.బుచ్చి లయన్స్‌క్లబ్ సేవా కార్యక్రమాలు అద్బుతమని అన్నారు. అనంతరం ఎస్ఐ వీర ప్రతాప్ లయన్స్‌క్లబ్ వారికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో భాగంగా పాస్టు ప్రెసిడెంట్లకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. బుచ్చి లయన్స్ క్లబ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, ట్రెజరర్ ముత్యాల బాస్కర్, కౌన్సిలర్ రాచూరు సత్యం, రాచూరు సురేష్,మాల్యాద్రి, డాక్టర్ జావిద్,కత్తిమహేష్, తెలనాకుల మురళీ,కనిగెల్పుల సురేష్‌బాబా,కనిగెల్పు ఆనందరావు, బిఎం, పాస్టు ప్రెసిడెంట్లు గాదంశెట్టి సత్యనారాయణ, దర్శి నితీష్‌గుప్తా, పలువుర్ని ఘనంగా సన్మానించారు.

## రామ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతం



**సైదాపురం, జనవరి 30, ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో మండల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సమన్వయంగా ముందుకు వెళుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మండల జేసీయస్ ఇన్‌చార్జ్ మన్నారపు రవికుమార్ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు వర్గ రాజకీయాలు ప్రోత్సహించకుండా సమన్వయంతో పార్టీ బలోపేతం కోసం కృషి చేసి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి నాయకత్వంలో అందరం పని చేయాలన్నారు. పార్టీ అధిష్టానం, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తనను నమ్మి జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌గా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల్లోని ప్రజలకు అర్హులైన వారికి పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన తెలుపుతూ ఎటువంటి వర్గ రాజకీయాలు ప్రోత్సహించకుండా పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. దాదాపు మూడున్నర సంవత్సరం పదవులు అనుభవించి కొంతమంది పార్టీకి వ్యతిరేకంగా సమావేశాలు పెడుతున్నారని, పార్టీ అధిష్టానం వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పార్టీ పక్కన పెట్టిన వారిని కలవడం అధిష్టానాన్ని ధిక్కరించడమే అవుతుందన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు నాయకులు, కార్యకర్తలు పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రామ్‌గోపాల్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, పెంచలయ్య, రమేష్‌బాబు, సర్పంచు శారదమ్మ, శివకుమార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిపై సమీక్షా సమావేశం



**సైదాపురం, జనవరి 30, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలో సర్పంచు ఎస్.సురేష్‌బాబు అధ్యక్షతన సచివాలయంలో కన్వీనర్లతో గ్రామ అభివృద్ధిపై సోమవారం సమీక్షా సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ కన్వీనర్లు గుమ్మడి వీరాస్వా మి, తిరుపతమ్మలు సచివాలయ సిబ్బం ది, వలంటీర్లతో అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు పలుగోటి పెంచలమ్మ, పంచాయతీ కార్యదర్శి జిలానీబేగ్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాటేపల్లివాసుల ఆందోళన



**వింజమూరు, జనవరి30, ప్రభాతవార్త:** వింజమూరు మండలం కాటేపల్లి గ్రామస్తులు సోమవారం తహసిల్‌దార్ కార్యాలయం ఎదుట గ్రామంలో అర్హులైన వారందరికి భూపంపిణి చేయాలని ఆందోళన చేపట్టారు.గ్రామస్తులు తెలిపిన వివరాలమేరకు ప్రస్తుతం భూపంపిణి చేసేందుకు సేకరిస్తున్న వివరాల మేరకు కాటేపల్లి పంచాయతి రెవెన్యూపరిధిలోని వుండే అర్హులైన పేదప్రజలకు భూపంపిణినందు డిఫామ్ పట్టాలు అందజేయాలన్నారు.అలాగే కాటేపల్లి రెవెన్యూ పరిధిలో ప్రభుత్వం విధించిన 145సెక్షన్ యందు వున్న భూములను ఆక్రమించుకున్న భూబకాసూరులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు.అలాగే ప్రస్తుత భూపంపిణీలో పట్టాలు ఇస్తామని అనర్హులవద్ద భారీఎత్తున ముడుపులు తీసుకున్నవారిపై విచారణచేపట్టి వాస్తవాలను గ్రామసభలో తెలపాలన్నారు.కాటేపల్లి పంచాయతీ పరిధిలో షుమారు 1277ఎకరాలు ప్రభుత్వ భూములున్నాయన్నారు.గతంలో కొంతమంది భూఆక్రమణలకు పాల్పడుతున్న సమయంలో గ్రామస్తులు కొంతమంది ప్రభుత్వభూములను కాపాడుకునేందుకు న్యాయస్తానాన్ని కూడా ఆశ్రయించడం జరిగిందన్నారు.ఇటీవల జాయింట్ కలెక్టర్ కాటేపల్లి పంచాయతీకి విచ్చేసి భూములను పరిశీలించి సమగ్రవిచారణ జరిపి స్తానిక రెవెన్యూ అధికారులకు ప్రభుత్వ భూములకు సంబందించి కౌంటర్ దాఖలు చేయాలని స్తానిక అదికారులకు అదేశించిన ఇప్పటి వరకు జె.సి ఆదేశాలను పట్టికంచుకోలేదన్నారు .గ్రామసభలో 306అర్జీలు పంచాయతి పరిదిలోని ఆర్హులు అందజేయగ వారిలో 200మంది అర్జీలను అర్హులుగా అదికారులు తేల్చారన్నారు.పంచాయతిలో ప్రభుత్వ అనాదీనం షుమారు400ఎకరాలు వుందన్నారు కాని ప్రస్తుతం ఆక్రమించిన వారిపైన కేసులు నమోదుచేయకుండ వారిపేర్లమీద భూపంపిణి చేసేందుకు నివేదికలు తయారుచేయడం దారుణమాన్నారు.షుమారు 750ఎకరాలు ట్యాంపరింగ్,బినామిడిపారం పట్టాలను కొంతమంది అనర్హులు పొందారన్నారు.వారిమీదకూడా ఎలాంటి చర్యలుతీసుకోలేదన్నారు.ప్రస్తుతం రెవెన్యూ అదికారుల తీరుచూస్తే తిలాపాపం తలా పిడికడు అన్నట్లు కంచే చేను మేసినట్లు చోద్యంచూస్తున్నారన్నారు.ఇప్పటికైనా జిల్లా అదికారులు సమగ్ర విచారణ జరిపి అనర్హులను గుర్తించి, అనర్హులు పొందిన పట్టాలను రద్దుచేసి అర్హులైన నిరుపేదలకు భూపంపిణి చేయాలని గ్రామస్తులు కోరారు.

## ఘనంగా గాందీ వర్ధంతి వేడుకలు



**వింజమూరు, జనవరి30, ప్రభాతవార్త:** వింజమూరు తహసిల్‌దార్ కార్యా లయంలో సోమవారం మహాత్మాగాంది వర్ధంతి వేడుకలను తహసిల్‌దార్ చొప్పా రవీంద్రబాబు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యాలయంలోని గాంధీ చిత్రపటానికి నివాళులర్పి ంచారు. ఈసందర్భంగా తహసిల్‌దార్ మాట్లాడుతు మహాత్మాగాంది జాతిపితగ పేరుపొం దారని ఆయన శాంతి,సత్యం,అహించ వంటి ఆయుధాలతోనే స్వాతంత్ర్యాన్ని సంపాదించారన్నారు.
స్వతంత్రంకోసం ఆయన చేసిన పోరాటాలు నేటితరం ప్రజలందరికి ఆదర్శమన్నారు.మహాత్ముడు అనుసరించిన విధానాన్ని ప్రతివక్కరు ఆచరించాలన్నారు.ఈకార్యక్రమంలో డిప్యూటి తహసిల్‌దార్‌శ్రీనివాసులు,ఆర్.ఐ షేక్ సిరాజ్,జూనియర్ సహాయకులు శ్రీనివాసులు,ఎ.ఎస్.ఒ లలిత,గ్రామ సర్వేయర్‌లు నాగేంద్ర,వి.ఆర్.ఒలు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థినికి అభినందనలు



**బిట్రగుంట, జనవరి 30 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్లస్ 2లో విద్యనభ్యసిస్తున్న 9వ తరగతి విద్యార్థిని యన్నాబత్తిన భావన మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం పట్ల ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెంచులక్ష్మి, ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం తమకెంతో గర్వకారణంగా వుందని తెలిపారు. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో పాటు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణచక్రవర్తి ప్రత్యేకంగా అభినందించడం తమకెంతో సంతోషంగా వుందని తెలిపారు.

## బోగోలులో గాంధీ వర్ధంతి



**బిట్రగుంట, జనవరి 30 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులో సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో గోవిందరావు, కార్యాలయ సిబ్బంది, ఎంపిటిసి సభ్యులు, తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొని జాతిపితకు నివాళులర్పించారు.

## కుష్ఠు వ్యాధిపై అవగాహన



**బిట్రగుంట, జనవరి 30 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ కార్యాలయంలో సోమవారం కుష్ఠు వ్యాధిపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, 1,2 సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సచివాలయాలు ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలి



**బిట్రగుంట, జనవరి 30 ప్రభాతవార్త** గ్రామ సచివాలయాలు ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలని మండల ఇవోపిఆర్‌డి శ్రీదేవి ఆదేశించారు. ఆమె సోమవారం మండలంలోని జక్కేపల్లిగూడూరు, తాళ్ళూరు గ్రామ సచివాలయాలలో స్పందన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్‌లో వుంచి వాటికి పరిష్కారమార్గాలు కూడా అర్జీదారులకు వివరించాలని ఆమె సూచించారు. స్పందనలో పాల్గొనని సచివాలయాల సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని కావున బాధ్యతాయుతంగా, జవాబుదారితనంగా పనిచేయాలనిఆ దేశించారు. ఇప్పటి వరకు వచ్చినఅర్జీలు, పరిష్కారాలపై ఆమె సమీక్షించారు.

## హెచ్‌ఐవి రోగులను ప్రతి ఒక్కరు ఆదరించాలి

**కావలి రూరల్, జనవరి 30 ప్రభాతవార్త** హెచ్‌ఐవి రోగులను సమాజంలో చిన్నచూపు చూడకుండా దాతలు ఆదరించి తమవంతు సహాయం చేయాలని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, ఎస్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాంసుందర్‌లు తెలిపారు. కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం రూరల్ హెల్త్ సెంటర్‌లో సోమవారం హెచ్‌ఐవి రోగులు 250 మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అనంతరం హెచ్‌ఐవి రోగులకు డి.సుబ్బారావు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు సిఐ రాజేష్, ప్రిన్సిపాల్ శ్యాంసుందర్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం హెచ్‌ఐవి బాధితులకు రుణ సదుపాయం కల్పించి జీవనోపాధికి కృషి చేయాలన్నారు. కావలి పట్టణంలోని ప్రముఖులు హెచ్‌ఐవి రోగులకు సహాయం చేయాలని కోరారు. దాతలు డాక్టర్ సతీష్ బియ్యం, సిద్దార్ద్ బెడ్ కళాశాల అధ్యాపకురాలు గోధుమపిండి, ఎంఎస్‌ఆర్ డిగ్రీ కళాశాల రాగిపిండి, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ బన్సీ రవ్వ, ఖర్పూరం, జనప్రకాశిని రవీంద్ర, కోటేశ్వరరావులు బియ్యాన్ని అందజేశారు. తాళ్ళపాళెం పాస్టర్ జేసింత, జెనోవా, శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, అమృత్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు



**కోవూరు, జనవరి 30 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కులో ఉన్న మహాత్ముని విగ్రహానికి ఆ మహనీయుని 75వ వర్ధంతి సందర్భంగా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మహాత్మా గాంధీ అహింస మార్గంలో శాంతియుతంగా దేనినైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. ఈ రోజు ప్రపంచమంతా ఆయన చూపిన బాటలో నడుస్తుండడం భారతీయులుగా మనందరికి గర్వకారణం అన్నారు. ఈ వర్ధంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని బాటలో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు రవికుమార్ , సత్యనారాయణరెడ్డి, సంపత్, విజయ్, నాసిర్ మహ్మద్, గోపాల్, మురళి, అనిల్ , ఆదిశేషయ్య, సుబ్బారెడ్డి, సూర్య, తదితరులు ఉన్నారు.

## నేతలకు కృతజ్ఞతలు తెలిపిన అనూప్



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** కోవూరు వైసీపీ యువజన సంఘం కమిటీలో సభ్యులుగా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేత నియమింపబడిన వార్డు సభ్యులు, వైసీపీ యువనేత అత్తిపల్లి అనూప్‌రెడ్డి సోమవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబు రెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డిలను కలిసి శాలువా, బొకేతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీకి ఎమ్మెల్యే ప్రసన్నకు మార్‌రెడ్డికి ఎల్లవేళలా కృతజ్ఞుడిగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## హెల్మెట్‌లు ధరించి ప్రమాదాలు నివారించండి



**కోవూరు, జనవరి 30 ప్రభాతవార్త** : ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించి ప్రమాదాలను నివారించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరులోని పోలీస్ సర్కిల్ కార్యాలయ ప్రాంగణం నుంచి కోవూరు పురవీధుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హెల్మెట్ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు నిర్వహించిన హెల్మెట్ బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనచోదకులు హెల్మెట్ ధరించని కారణంగా ఎంతో మంది రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కూడా పోగొట్టుకు న్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ విధి హెల్మెట్ ధరించాలన్నారు. కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు ఈ బైక్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. కేవలం హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ద్విచక్ర వాహనదారులకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోవూరు, ఇందుకూరుపేట ఎస్సైలు డి. వెంకటేశ్వరరావు, సీహెచ్ వాసు, నేతలు ఎం. చిరంజీవి, కె. ప్రసాద్, కె. మల్లికార్జున, అంజన్‌రావు, తదితరులు ఉన్నారు.

## అర్హత కలిగిన వారందరికీ రుణాలు ఇవ్వాలి



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** పొదుపు గ్రూపుల్లో అర్హత కలిగిన వారందరికీ బ్యాంక్ రుణాలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏపీఎం వెంకటస్వామి అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో సోమవారం మండల పరిధిలోని వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ రుణాలు అందించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. పొదుపు గ్రూపులు కూడా రుణాల మంజూరు విషయంలో బ్యాంకులకు గానీ, వీవోఏలకు గానీ ఎక్కడా కూడా డబ్బులు చెల్లించరాదన్నారు. ఈ సందర్భంగా వీవోఏల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు శ్రీనివాసులు, షఫీ, రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

## జగనన్న గోరుముద్ద పథకం ఎంతో ఉపయోగకరం



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద పథకం వారికి ఎంతో ఉపయోగకరమని ఎంఈవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం గంగవరం ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం అమలులో ప్రభుత్వం నిర్దేశించిన మెనూతో పాటు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అన్నారు. అదేవిధంగా గంగవరం గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అవుట్ రీచ్ ప్రోగ్రాన్ని నిర్దేశించిన గడువులోపు పూర్తిచేసేలా గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం గ్రా మంలో నిర్మాణాలు జరుగుతున్న చెత్తనుంచి సంపద కేంద్రం పనులను పరిశీలించారు. ఈ పరిశీలనలో గ్రామ సర్పంచ్ వై. లక్ష్మీకుమారి, పంచాయతీ కార్యదర్శి కరుణ, ఉన్నారు.

## మహాత్మునికి ఘన నివాళులు



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** జాతి పిత మహాత్మా గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా కోవూరులోని గాంధీ పర్కు వద్ద నున్న మహాత్ముని విగ్రహానికి సోమవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారన్నారు. ఆ మహనీయుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, వైసీపీ నేతలు ఎం. చిరంజీవి, వి.శివకుమార్‌రెడ్డి, కె. మల్లికార్జున, భాస్కర్, ఉపసర్పంచ్ మోషా, కె. ప్రసాద్, వెంకటేశ్వర్లు, అంజన్‌రావు, తదితరులు ఉన్నారు.

## ఈ క్రాప్‌కు రైతులు సహకరించాలి



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ చేపడుతున్న ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు కార్యక్రమానికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని వ్య వసాయ శాఖ కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ కోవూరు వ్య వసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఈ సీజన్‌కు గానూ 63,812 ఎకరాల్లో వివిధ పంట రకాలు సాగుచేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి సోమవారం నాటికి 41,914 ఎకరాల్లో ఈక్రాప్ నమోదు చేయడం జరి గిందన్నారు. మిగిలిన ఎకరాలు కూడా ఫిబ్రవరి మొదటి వారంలో పూర్తిచేసేలా వ్యవసాయ సహాయకులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈక్రాప్ నమోదు చేసుకోవడం వలన రైతులకు ఎలాంటి ఉపయోగాలు ఉన్నా యో వారికి వివరించాలన్నారు. అదేవిధంగా పొలంబడి కార్యక్రమాన్ని పారదర్శకంగా అమలు చేసి వ్యవ సాయంలో వస్తున్న మెళుకువలపై రైతులకు అవగాహన పెంచాలన్నారు.

## హక్కులు, బాధ్యతలపై అవగాహన చేసుకోవాలి

**కోవూరు, నవంబరు 30 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన హక్కులు, బాధ్యతలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరు రామచంద్రాపురం కాలనీలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా ఎస్సీ, ఎస్టీలను అంటరానివారిగా చూడడం చట్టరీత్యా నేరమన్నారు. అటువంటి విషయాలను ప్రోత్సహించిన వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. ఎస్సై డి. వెంకటేశ్వరరావు, ఎంపీడీవో శ్రీహరి ఏఎస్‌డబ్ల్యూ మనోజ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య ఏపీఎం వెంకటస్వామి, సంక్షేమాధికారులు పద్మ, వెంకట్రావు, సుప్రజ మేరీ గ్రామస్తులు ఉన్నారు.

## ఆకట్టుకున్న మానవహారం



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** హెల్మెట్ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కోవూరు సర్కిల్ పరిధిలోని రెండు మండలాల పోలీసులు , యువకులు, నేతలు కలిసి చేపట్టిన హెల్మెట్ బైక్ ర్యాలీ కోవూరు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. కోవూరు సరి క్ల్ పరిధి నుంచి బయలుదేరిన ఈ ర్యాలీ కోవూరు పురవీధుల గుండా బజారు సెంటర్‌కు చేరుకుని అక్కడ మానవహారం చేపట్టారు. హెల్మెట్లు ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ పిలుపునిచ్చారు.

## సాంకేతిక పరిజ్ఞానంపై మరింత అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, జనవరి 30ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు వేగంగా విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానంపై మరింత అవగాహన పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కె. సందీప్‌కుమార్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం స్ట్రాటజీస్ ఫర్ అకడమిక్ ప్రాజెక్టు సక్సెస్ , పేపర్ పబ్లిషింగ్ అనే సాంకేతిక అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక రంగంలో వస్తున్న వివిధ మార్పులు, ధోరణిలు గురించి ఎప్పటికప్పుడు సమగ్రంగా అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచించారు. సమీప భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతిక అంశాలు కీలకపాత్ర పోషించనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు జహీర్ అహ్మద్, డి. వెంకట సాయి,. కళాశాల సీఎస్ఈ విభాగాధిపతి బి. గాయత్రి, డాక్టర్ పి. నాగేంద్రకుమార్ పలు సూచనలు చేశారు.

## రైతులకు వరిలో సమగ్ర సస్యరక్షణపై అవగాహన



**కొడవలూరు జనవరి 30 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం, తాలాకుల దిన్నె, పాతవంగల్ల గ్రామలలో నెల్లూరు జిల్లా వనరుల కేంద్రం డిడి శివనారారయణ, ఎఆర్ఎస్ శాస్త్రవేర్త సురేఖ, ఎఓ మాధురిమ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు రైతులకు వరిలో సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు. వరిలో సామూహిక ఎలుకల నివారణపై అవగాహన కార్యక్రమము గురించి ప్రదర్శించడం చూపించడం జరిగింది. అనంతరం పాతవంగల్లు గ్రామంలో వరి పొలాలు వివిధ రకాలైన ఆర్ఎన్ఆర్-15048, కెఎన్ఎం-1638, కెఎన్ఎం-733 పరిశీలించి, ఉల్లికోడు నివారణకు ఫిప్రోనిల్ గుళికలు ఉపయోగించాలనీ సూచించారు. తాటాకులదిన్నె ఆర్‌బికె చానల్ సబ్‌క్రిపషన్ మరియు సమగ్ర సమాచార కేంద్రం 155251 గురించి రైతులకు వివరించారు. సాంకేతిక సలహాలు కోసం ఫోన్ కాల్స్ చేసి సద్వి నియోగం చేసుకోవాలనీ సూచించారు. ఎంఎఓ సిహెచ్ఎస్ లక్ష్మీ, ఎఇఒ అనుష, విఎఎ వంశీకృష్ణ, తాటాకు లదిన్నె గ్రామ సర్పంచ్ విజయ్ భాస్కర్‌రెడ్డి, వేమూరి తిరుమల, అబ్బయ్యరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముదివర్తి కాజ్‌వే టెంటర్లు రద్దు అయ్యాయా? లేదా?



**బుచ్చి జనవరి 30 ప్రభాతవార్త** కోవూరు నియెజకవర్గ ప్రజల చిరకాల వాంచ అయిన ముదివర్తి -ముదివర్తి పాళెం కాజ్‌వే కి 85 కోట్లు మంజూరు అయి, అవి రద్దు అయ్యాయని తెలిసింది ! వాస్తవమా కాదా అని కోవూరు మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. బుచ్చిరెడ్డిపాళెం మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి తెచ్చి 130 కోట్లకు మరలా అంచనాలు తయారు చేయించి కేంద్రంకి పంపితే అక్కడ అసలుకే మోసం వచ్చిందని తెలిసిందని అన్నారు. 3 నెలల క్రితం సిఎం చేత శంకుస్థాపన చేయించినా ఇప్పటి వరకు టెండర్లు జరగలేదని అన్నారు. కోవూరు నియోజకవర్గంలో 2లక్షల 50 వేల మంది ప్రజలకు ఈవిషయం సమాధానం చెప్పాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రజలలోకి వెళ్ళి ఓటు అడిగే నైతిక హక్కులేదని తీవ్రంగా విమర్శించారు. అనంతరం కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం ప్రజల్ని తీవ్రంగా మోసం చేస్తుందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డు పనులు ప్రారంభం అయి నెలలు గడస్తున్నా రకరకాల కారణాలు చెబుతు కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వ్యాపరస్తులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రకరకాల కొలతలు వేసి ప్రజల్ని మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు. రానున్న రోజులలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చ రిం చారు. ఈ కార్యక్రమంలో అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మండలపార్టీ అధ్యక్షులు ఎం.వి శేష య్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, బిసి నాయకులు బత్తల హరికృష్ణా, కావలి వెంక టేశ్వర్లు, తాళ్ల నరసింహస్వామి, కోటి, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, వింజం రామానాయుడు, బండ్ల కొండ య్య, నెల్లూరు దయాకర్‌రెడ్డి, సొల్లేటి ప్రభాకర్, మైనార్టీనాయకులు ఖాదర్‌భాషా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న ప్యూర్ స్మైల్ పర్వీన్



**నెల్లూరుటౌన్, జనవరి 30, ప్రభాతవార్త:** విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డు విశ్వ గురు వరల్డ్ రికార్డ్ సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరులోని ప్యూర్ స్మైల్ చారిటీస్ వ్యవస్థాపక నిర్వాహకులు షేక్ పర్వీన్‌కు బహుకరించారు. సోమవారం తెలంగాణా రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని కూకట్‌పల్లి నందు ఉన్న భారత్ వికాస్ పరిషత్‌లో జాతీయ స్థాయిలో స్వామి వివేకానంద ఐకాన్ అవార్డు ముఖ్య అతిథిగా హాజరైన జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పర్వీన్ అందుకున్నారు. ఈ అవార్డు రావడం వలన తనకు సేవా కార్యక్రమాలు బాధ్యత మరింతగా పెరిగిందని అవార్డుగ్రహీత పర్వీన్ పేర్కొన్నారు. ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద వర్గాలను ఆదుకునే భాగ్యం తనకు కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు. పర్వీన్‌కు అవార్డు లభించడం పట్ల పలు జిల్లాల నుంచి సేవా సంస్థ నిర్వాహకులు ఆమెకు చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు.

## పారిశుధ్య కార్మికులకు ముఖ హాజరు మినహాయింపు ఇవ్వాలని నిరసన, ధర్నా



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 30, ప్రభాతవార్త:** మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) ఆధ్వర్యంలో కొత్తగా ప్రవేశపెట్టిన ఫేస్ యాప్ నుంచి మున్సిపల్ కార్మికులకు ముఖ హాజరు మినహాయింపు ఇవ్వాలని అలాగే క్లాప్ వెహికల్స్ డ్రైవర్స్‌కి బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ దర్గా దగ్గర నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కె. పెంచలనరసయ్య, సీఐటియు నగర, రూరల్ కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, కిన్నెర కుమార్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికి స్మార్ట్ ఫోన్ ద్వారా ఫేస్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని హాజరు వేసుకోవాలని నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. మున్సిపల్ కార్మికులుగా పని చేస్తున్న వారిలో అత్యధికంగా నిరక్షరాస్యులు ఉన్నారని, స్మార్ట్ ఫోన్ వాడే విధానం వారికి తెలియదన్నారు. ఇప్పటికే సచివాలయ సెక్రటరీలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు పారిశుధ్య కార్మికులకు ముఖ హాజరు తీస్తున్నారని వివరించారు. కొత్తగా పారిశుధ్య కార్మికులు పెద్ద ఫోన్లు తీసుకుని కార్మికులే ముఖ హాజరు వేసుకోవాలని చెప్పడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో 54వ డివిజన్‌లో 5 పాయింట్స్ ఇచ్చి అక్కడ ముఖ హాజరు తీసుకోవాలంటే మున్సిపల్ కార్మికులకు వ్యయప్రయాసాలతో కూడుకున్న పరిస్థితి అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మున్సిపల్ కార్మికులను ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా క్లాప్ వెహికల్ డ్రైవర్స్‌కు సంబంధించి నాలుగు నెలల జీతాల బకాయిలు చెల్లించాలని కోరారు. జీతాలలో కోత విధించి పీఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాలో జమ చేయడంలేదని, దాదాపు 50 మంది డ్రైవర్లు రోడ్డున పడే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. వీరిని కూడా కార్పొరేషన్ డ్రైవర్లుగా కొనసాగే విధంగా చర్యలు తీసుకుని, బకాయి జీతాలు చెల్లించాలని కోరారు. అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రూరల్ అధ్యక్షులు కొండ ప్రసాద్, సీఐటీయు రూరల్ నాయకులు దేవతాటి సంపత్‌కుమార్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నగర, రూరల్ కార్యదర్శులు కామాక్షమ్మ, దేశమూర్తి, మున్సిపల్ యూనియన్ నాయకులు అశోక్, సుజాతమ్మ, చెన్నయ్య, శ్రీనివాసులు, లోకేష్, ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆఫ్రాన్ మరమ్మతు పనులలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి

**నెల్లూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:** సోమశిల ప్రాజెక్టు పెండింగ్‌లో ఉన్న ఆఫ్రాన్ మరమ్మతు పనులలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నెల్లూరు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు బీజేపీ నమామి గంగే రాష్ట్ర ప్రముఖ మిడతల రమేష్ నిరసన పత్రం సమర్పించారు. 2021లో వరదలకు డ్యాం ముందు భాగంలో దెబ్బ తిన్న ఆఫ్రాన్ మరమ్మతు పనులు నిలిచిపోయాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులను అర్ధాంతరంగా ఆపివేశారు. వరదలకు దెబ్బ తిన్న సోమశిల ముందు భాగం మరమ్మతు పనులకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రయారిటీగా ఆఫ్రాన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. అటువంటి పనులకే రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సోమశిల జలాశయానికి ఇరువైపులా ఉన్న రక్షణ దెబ్బ తిన్నాయి. రక్షణ గోడలు నిర్మించే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దర్శనం వైపు ఉన్న శివాలయం వద్ద రక్షణ కూడా బీటలు వారి ఉన్న రక్షణ గోడలు నిర్మించేందుకు ఇటువంటి చర్యలు తీసుకోలేదు. సోమశిల జలాశయం నుంచి కండలేరుకు నీటిని విడుదల చేసే రెండు గేట్లలో ఒక గేటు నియంత్రణలో లేదు. అవసరమైన సమయంలో ఆ గేటు మొరాయిస్తూ ఉంది. సోమశిల డ్యాం క్యాస్ట్ గేట్లకు లీకేజీలకు గురై ఉన్నాయి. అంతర్ రాష్ట్ర ప్రాజెక్టు మరియు బహుళార్ధ సాధక ప్రాజెక్టు అయిన సోమశిల జలాశయం మరమ్మతుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని బీజేపీ డిమాండ్ చేస్తుంది.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లలో ప్రధానమంత్రి చిత్రపట ప్రభుత్వం లోగో ఏర్పాటు చేయాలి



**నెల్లూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:** నేషనల్ హెల్త్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్‌కి 7294 హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది. పర్మినెంట్ బిల్డింగ్ లేకపోతే అదనపు బడ్జెట్ కేటాయిస్తారు. డాక్టర్లకు, నర్సులకు, సపోర్ట్ స్టాఫ్‌కు నేషనల్ హెల్త్ మిషన్ నిధుల నుంచే జీతాలు చెల్లిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ స్కీమ్‌ను తప్పుదోవ పట్టిస్తుంది. నెల్లూరు జిల్లాలో ఉండే హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని మరియు కేంద్ర ప్రభుత్వం లోగోను ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. జిల్లా కార్యదర్శి ఏకసిరి ఫణిరాజు, డాంగే నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి తిరువీధి నారాయణరావు, మండల అధ్యక్షుడు ఆదినారాయణ, చిలకా ప్రవీణ్‌కుమార్, మారం కృష్ణ, జయచంద్ర, చైతు, బట్టు రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి సమావేశం రసాబాస, కార్యదర్శి తీరుపై సభ్యుల ధ్వజం

**జలదంకి, జనవరి30, ప్రభాతవార్త:** జలదంకి పంచాయతి సమావేశం అంజండాలోని అంశాలపై చర్చ జరగకుండానే రసాబాసగ ముగిసిన విదంపై సభ్యులు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తూ పంచాయతీ కార్యదర్శి నిర్వాకంపై ధ్వజమెత్తారు. ప్రతి సమావేశంలో చర్చను ప్రక్కదారి పట్టిస్తు ఒకవర్గంవారికి కొమ్ముకాస్తూ రాజకీయాలు చేస్తున్నాడని అగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగి సక్రమ విధులు నిర్వహించకుండ పూర్తి రాజకీయాలు వంటపట్టించుకోవడం దురదృష్టకరమని వాపోయారు. పంచాయతి సమావేశం స్తానిక సచివాలయ సమావేశపు మందిరంతో సోమవారం ఉదయం ప్రారంభమైంది. సర్పంచ్ చలంచర్ల అనూరాద అద్యక్షతన జరిగిన సమావేశంలో అజెండాలోని అంశాలపైనే దృష్టిపెట్టి అభివృద్దికి పాటుపడదామని కొందరు సభ్యులు పట్టుబట్టారు. అయితే సభను తప్పదోవ పట్టించేందుకు అన్నట్లుగా ఉపసర్పంచ్ ఎక్కడ ఆశీనులు కావాలన్న పాయింట్ లేవనెత్తి గందరగోళానికి తెరదీశాడని కార్యదర్శిపై సభ్యులు మండిపడ్డారు. పంచాయతీకి ఎంతనిధులు మంజూరైనాయి. ఏపనులకు ఖర్చుచేశారు. లేఔట్లకు అనుమతులు, వాటికి కరంటు కనెక్షన్లకు అనుమతులు ఎవరిచ్చారు, పంచాయతీ ట్రాక్టర్ గ్రామాల పనులకు కాకుండా ఎవరెవరి పనులకు ఉపయోగిస్తుంది. పారిశుధ్య కార్మికులు ఎక్కడెక్కడ పనులు చేస్తున్నారు. వంటి వాటిపై ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి నిలదీశారు. అంతేకాకుండా సమాచారహక్కు చట్టకింద అడిగిన సమాచారం ఇవ్వకుండా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రశ్నించారు. అందుకు సమాదానం చెప్పాలని పట్టుబట్టారు. దీంతో వక్కసారిగ అరుపులు కేకలతో గందరగోళం చెలరేగింది. సమావేశానికి సంబందంలేని వారు రావడం వారిష్టం వచ్చినట్లు మాట్లాడడంపరిపాటైపోయిందని ఇలా అయితే పంచాయతి ఎక్కడ ముందుకు పోతుందని కొందరు సూటిగ ప్రశ్నించడం కనిపించింది. అయినప్పటికి సభకు సంబందంలేని వ్యక్తిగత విషయాలను లేవనెత్తడం వంటివాటితో అర్ధాంతరంగా ముగిసింది. దీనిపై అధికశాతం సభ్యులు పెదవివిరిచారు. ప్రతి విషయంలో రాజకీయదోరణిలోనే ఆదిపత్యంకై కొంతమంది ఆరాటపడడం శోచనీయమని ఇలా అయితే అభివృద్ది ఎలా సాధ్యమవుతుందని బహిరంగంగానే విమర్శిస్తు వెళ్ళడం కనిపించింది.

## కలెక్టర్‌కు సైనిక వెల్‌ఫేర్ ఫండ్ అందజేసిన మెప్మా పీడీ



**నెల్లూరు అర్బన్, జనవరి 30, ప్రభాతవార్త:** సైనిక వెల్‌ఫేర్ ఫండ్ రూ. 75వేలను జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ నెల్లూరు ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ డి.రవీంద్రలు అందజేశారు. సోమవారం మెప్మా పీడీ రవీంద్ర జిల్లా కేంద్రమైన నెల్లూరులోని కలెక్టర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అందజేశారు.

## అందరికి ఆదర్శం గాందీజి

**వరికుంటపాడు, జనవరి30, ప్రభాతవార్త:** అందరికి ఆదర్శమైన వ్యక్తి జాతిపిత మహాత్మాగాందియని ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు అన్నారు. గాందిజీ వర్ధంతి సందర్భంగ స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయంలో గాంది చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. ఈసందర్బంగ ఎం.పి.డి.ఒ మాట్లాడుతు శాంతి యుత మార్గంలో స్వాతంత్ర్య పోరాటంలో గాందిజీ ఎనలేని కృషిచేశాడని కొనియాడా రు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఒ కార్యాలయ సీనియర్, జూనియర్ సహాయకులు శీతారామాంజనేయు లు, రామకృష్ణారెడ్డి, పంచాయతి కార్యదర్శి వెంకటకృష్ణ, ఉపాదిహామి పదక ఇ.సి హజంత్, కార్యాలయ సిబ్బంది శిరీష, ప్రసాద్, మూర్తి, రమణయ్య, వెంకటేశ్వర్లు , మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ల రవాణాపై సబ్‌కలెక్టర్‌కు టిడిపి నేతలు ఫిర్యాదు




**కందుకూరు, జనవరి30, ప్రభాతవార్త** రామాయపట్నం పోర్టు పనుల కోసం చీమకుర్తి నుంచి చేవూరు వైపు గ్రానైట్ ముడిరాయి తీసుకువెళ్తున్న టిప్పర్లమూలంగా ప్రమాదాలు జరుగుతున్నాయని టిడిపి నేతలు సోమవారం కందుకూరు సబ్‌కలెక్టర్ శోభికాను కలిసిఫిర్యాదు చేశారు. ప్రమాదాన్ని నివారించాలని, ఆ ప్రాంతంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ ఇన్‌చార్జిఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే దివి శివరాం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. టిప్పర్ల కారణంగాతరచూ ప్రమాదాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. రోడ్లు సరిగా లేకపోవడం, ఓవర్ లోడింగ్ మూలంగా రాళ్లుజారిపడి ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఆ ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు గురిఅవుతున్నారనిచెప్పారు. దీనిపై సబ్‌కలెక్టర్ శోభికా స్పందిస్తూ అధికారులతో మాట్లాడి పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గాంధీజీ ఆశయాల బాటలో ప్రతి ఒక్కరు పయనించాలి



**కావలి, జనవరి 30 ప్రభాతవార్త** స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీకి ప్రపంచ దేశాల్లో మంచి గుర్తింపు వుందని, ఆయన ఆశయాల బాటలో అందరం పయనిద్దామని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కావలి ఎమ్మెల్యే కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కావలి పట్టణ కోర్టు సెంటర్‌లో వున్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ లాంటి గొప్ప మహనీయుడుని మనం స్మరించుకోవడం ఎంతో సంతోషమన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజలకు జవాబుదారితనంగా వుండేలా ఈ వ్యవస్థను తీర్చిదిద్దారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి జగనన్న సచివాలయ వ్యవస్థే అందుకు నిదర్శనమన్నారు. అహింసా మార్గంలో గాంధీజీ స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టారన్నారు. ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. ఆ మహానుభావుడి ఆశయాల బాటలో అందరం పయనించాలన్నారు. గాంధీజీ జయంతి, వర్ధంతి కార్యక్రమాల్ని మనం జరుపుకోవడం అదృష్టమన్నారు. ఆయన సేవలు, చేసిన కృషి భావితరాలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాలలో ఎయసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ఎంపిపి కొండమ్మ, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్, గంధం ప్రసన్నాంజనేయులు, ప్రసాద్‌రెడ్డి, అయ్యవారు కృష్ణారెడ్డి, నల్లూరు వెంకట రమేష్, కనమర్లపూడి వెంకట నారాయణ, నాగాచారి, షాహుల్ హమీద్, పొనుగోటి అనూరాధ, కుందుర్తి సోదరులు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), కనపర్తి రాజశేఖర్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, మండలి కృష్ణారావు, బండారు మహేష్‌నాయుడు, డాక్టర్ మనోహర్ బాబు, నాగనగారి శ్రీనివాసులు, దస్తగిరి, వైసిపి వైశ్య నేతలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రావూస్‌లో ప్రాంగణ ఎంపికలు



**నెల్లూరు, జనవరి30 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాలలో సోమవారం బజాజ్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగుల ఎంపిక కోసం ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. డిగ్రీ, పిజీ పూర్తిచేసిన విద్యార్థులు ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. బజాజ్ సంస్థ సేల్స్ మెనేజర్ చైతన్య, ఏరియా సేల్స్ మేనేజర్ అషోక్‌లు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. ఈ సందర్భంగా రావూస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు మాట్లాడుతు తమ విద్యార్థులతోపాటూ జిల్లాలోని నిరుద్యోగులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ ఎంపికలను నిర్వహించటం జరిగిందన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.చెన్నారావు, కంపెనీ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాజనులను రాజ్యాధికారం వైపు నడిపించడమే లక్ష్యం




**నెల్లూరుటౌన్, జనవరి 30, ప్రభాతవార్త:** మహాజనులు చైతన్యవంతులుపరిచి తద్వారా రాజ్యాధికారం వైపు నడిపించడమే లక్ష్యంగా ఎంఎస్‌పీ పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.కె.విశ్వనాథ్ మాదిగ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవనం నందు జిల్లా కోఆర్డినేటర్ గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వై.కె.విశ్వనాథ్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ అధినేత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పార్టీని బలమైన శక్తిగా నిర్మించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీని రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం రాజకీయ పార్టీలకు ధీటుగా తయారు చేస్తామని, 2024లో జరిగే ఎన్నికల్లో 175 నియోజకవర్గాల్లో మహాజన సోషలిస్టు పార్టీని బలపరుస్తామని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వర్గాల ప్రజలను పార్టీలో మమేకం చేస్తామని మహాజనులను రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఎంఎస్పీ కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ, కో కన్వీనర్ కోలగట్ల రమేష్ మాదిగ, సీనియర్ నాయకులు మంద పెంచలయ్య మాదిగ, గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, గోవిందవాసు మాదిగ, మహిళా ఇన్‌చార్జ్ గేరా జానకి మాల, మహిళా కన్వీనర్ చల్లా మనీషా, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, తాళ్లూరి శేషయ్య, మాచారం విజయలక్ష్మీ, మంద సుజాత, గంగపట్ల లక్ష్మమ్మ, లాయర్ ఫెడరేషన్ నాయకులు కొండయ్య, విహెచ్‌పీఎస్ నేత గూడూరు వెంకటరమణయ్య, లేబాక మురళీ, అక్కిలగుంట ఏసు మాదిగ, బొద్దుకూరి మహేష్, పి.రవిరంగయ్య, కావలి శ్రీను, జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు, పెద్దలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కోనలో విద్యుత్ షార్ట్ షర్క్యూట్‌తో పలువురికి గాయాలు

**పెంచలకోన(రాపూరు), జనవరి 30 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో సోమవారం ఆర్టీసి బస్టాండ్ ముందు వున్న ట్రాన్స్‌పార్మర్ వద్ద మండలు చెలరేగాయి. దీంతో కోనలోని 15కు పైగా దుకాణాలలో విద్యుత్ షార్ట్ షర్క్యూట్ జరిగి 30 మందికికరంట్ షాక్ తగిలింది. ఇందులో ఒకరికి శరీరం బాగా కాలింది. దీంతో భాదితున్ని వెంకటనే ఆలయ ఛైర్మన్ చెన్నుతిరిపాల్ రెడ్డి, ఇఒ జనార్ధన్ రెడ్డి ప్రధమ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో దుకాణాలలోనిఎలక్ట్రానిక్ ఉపకరణాలు చాలా వరకు దగ్ధమైనాయి. నష్టపోయిన తమను ఆదుకోవాలని దుకాణదారులు కోరుతున్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇఒ జనార్ధన్ రెడ్డిలు సంఘటనా స్థలానికచేరుకోని పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదం విషయం తెలుసుకున్న రాపూరు సిఐ కోటేశ్వర రావు, ఎస్ఐ కాంతి కుమార్‌లు కోనకు చేరుకోనిప్రమాదం జరిగిన తీరును స్థానికులను అడిగి తెలుసుకోని, ఆలయ ఛైర్మన్, ఇఒలతో ప్రమాదంపై చర్చించారు.

## సమిష్టికృషితో వైసిపి బలోపేతం కోసం పనిచేయాలి




రాపూరు, జనవరి 30 ప్రభతవార్త రాపూరు మండలంలోని వైసిపి నాయకులందరూ పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలని మండలజెసిఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీ నారాయణ రెడ్డి కోరారు. సోమవారం రాపూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంకటగిరి నియోజకవర్గపరిస్థితులను పరిశీలించి ఈ నియోజకవర్గానికి సమన్వయకర్తగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని నియమించడంజరిగిందన్నారు. మండలంలోని పార్టీ నాయకులందరూ నేదురుమల్లి నాయకత్వంలో పనిచేయడానికి సిద్దంగా వున్నారన్నారు. కోంతమంది నాయకులు మాత్రం పార్టీలోనే వుంటూ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారితో సంప్రదింపులుజరుపుతున్నట్లు తెలుస్తుందన్నారు. పార్టీ పదవులలో, అధికారిక పదవులలో వుంటూ పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపైవారిపై పార్టీ ఆధిష్టానం తగుచర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. పార్టీ ఆదేశాలను ప్రతి నాయకుడు, కార్యకర్తతప్పనిసరిగా పాటించాలన్నారు. త్వరలో గడప, గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో పార్టీ సమన్వయకర్త నేదురుమల్లిరాంకుమార్ రెడ్డి నాయకత్వంలో జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు బత్తినపట్టాభి రామి రెడ్డి, బోద్దు మధుసూధన్ రెడ్డి, దుగ్గిరెడ్డి నారసింహా రెడ్డి, బోమ్మిరెడ్డి వెంకటరమణా రెడ్డి, డాక్టర్ ఖాధర్‌భాషా, గుండు రాఘవయ్య, గౌస్‌ఫీర్, దమ్మాయి రమణయ్య, పలు గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## రాపూరులో రెవెన్యూ రికార్డులు పరిశీలించిన ఆర్‌డిఓ

**రాపూరు, జనవరి 30 ప్రభాతవార్త** నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మలోలా సోమవారం రాపూరు రెవెన్యూ కార్యలయంలో రికార్డులు పరిశీలించారు. కార్యలయానికి వచ్చిన ఆయన అసైన్‌మెంటు భూములకు సంబందించిన జాబితాను పరిశీలించారు. అలాగే మండలంలోరీసర్వే జరుగుతున్న తీరును తెలుసుకున్నారు. అనంతరం ఆయన బోజ్జనపల్లి పంచాయితీలోని పలు భూములను పరిశీలించారు. ఈయన వెంట తహశిల్దార్ శ్యాంసుందర్ రాజు, డిప్యూటీ తహశిల్దార్ అశోక్, సర్వేయర్ అశోక్, కార్యలయం సిబ్బంది, వి.ఆర్.ఓలు వున్నారు.

## కావలిలో భారీ అవినీతి జరుగుతోందని ఒప్పుకున్న కావలి ఎమ్మెల్యే



**కావలి, జనవరి 30 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో భారీ అవినీతి జరుగుతోందని స్వయాన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఒప్పుకున్నారని, ఇలాంటి ఎమ్మెల్యేను ప్రజలు ఇంటికి పంపాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. కావలి పట్టణ 39వ వార్డులో తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో 12వ రోజైన సోమవారం ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. ప్రజలు పడుతున్న అవస్థలు, సమస్యల్ని మాలేపాటి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలనుద్దేశించిఆయన మాట్లాడారు. పత్రికా విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి నోటికి వచ్చినట్లు వాగితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరికలు చేశారు. దోపిడీ, అరాచకాలు తప్ప అభివృద్ధి చేతగాని పరిపాలన సాగిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ మాలేపాటి విరుచుకుపడ్డారు. ప్రజల సొమ్మును ఈ ఎమ్మెల్యే దోచుకొని తింటున్నాడన్నారు. ఈవిషయం కావలి నియోజకవర్గ ప్రజలందరికి తెలుసునన్నారు. అక్రమంగా, మోసపూరితంగా గ్రావెల్ మాఫియాగా మారి కోట్లాది రూపాయలు దోచుకుంటున్నాడని దుయ్య బట్టారు. దమ్ముంటే అభివృద్ధి, అవినీతిపై చర్చించేందుకు ఈ ఎమ్మెల్యే సిద్ధం కావాలని మాలేపాటి సవాల్ విసిరారు. వైసిపి పాలన వచ్చినప్పటి నుంచి పట్టించుకునే వారే లేరని ప్రజలు బహిరంగంగా చెబుతు న్నారన్నారు. దోమల సమస్య పెరిగిపోయిందన్నారు. విషజ్వరాల బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారన్నారు. డ్రైనేజి సమస్య అస్తవ్యస్తంగా మారిందన్నారు. అభివృద్ధిని గాలికొదిలేసి దోపిడీ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్న ఈ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదంగా వుందన్నారు. ఈ మూడున్నరేళ్లలో చేస్తున్న దోపిడీలు, దాడులు, అరాచక పాలనలు, ప్రశ్నిస్తే తప్పుడు కేసులతోనే ఆయన పాలన సాగుతుందని, ఇక ఆయన ఆటలు సాగవని మాలేపాటి హెచ్చరికలు చేశారు. ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ వదిలించుకోవాలంటే రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని మాలేపాటి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేసే సత్తా ఒక్క చంద్రబాబునాయుడుకే వుందన్నారు. ఆయనను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించి అభివృద్ధికి పాటుపడదామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు పోట్లూరి శ్రీనివాసులు, మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్‌బాబు, ద్రోణాదుల వాసంతి, ద్రోణాదుల వెంకట్రావు, తోట కళ్యాణ్, బూసి రాజేష్, కె.మనోజ్, ఖాదర్ ఆలి, శ్రీలక్ష్మి, కుఖ్యారు అశ్వని, షేక్ మున్ని, జయంపు లీలావతి, లక్ష్మి, జూలి అరుణ, షేక్ బీబీజాన్, బూసి శేషమ్మ, నాగూరు, శివ, నలబోతు శ్రీనివాసులు, కొండ్రా శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



**నెల్లూరు, జనవరి 30 ప్రభాతవార్త-విద్య** ప్రభుత్వ ఉపాధ్యాయులు, పాఠశాలల సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన శక్తి వంచనలేకుండా కృషిచేస్తామని వైకాపా తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన ఆయన అక్కడ ఉపాధ్యాయులు, సిబ్బందితో మాట్లాడారు. సీనియర్ ఉపాధ్యాయులను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటికే అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లటం జరిగిందన్నారు. జాతాలు ఎప్పటికప్పుడు విదుల అయ్యేలా చేస్తామన్నారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్‌గా తాను చేపట్టిన సేవా కార్యక్రమాలను ఎమ్మెల్సీ అభ్యర్థిగా సైతం చేపడతానని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ గెలుపుకు అందరు కృషిచేయ్యాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం బోజనం పరిశీలించిన సర్పంచ్ పెంచలయ్య



**బుచ్చి జనవరి 30 ప్రభాతవార్త** మండలంలోని పెనుబల్లి గ్రామంలోని హైస్కూల్‌లో మధ్యహ్న బోజనాన్ని సర్పంచ్ ఒడా పెంచలయ్య పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కోవూ రు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆదేశానుసారం ( జగనన్న గోరుముద్ద) కార్యక్రమాన్ని పరిశీ లించినట్లు ఆయన తెలిపారు. బోజనం సంతృప్తి కరంగా ఉందని మెను ప్రకారం బోజనం పెడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో కోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవా ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.